

# వధూవరులకు జాతక పొంతన

## Horoscope Match Making







# భార్యా భర్తల వివాదాల అసలు రహస్యం




జ్యోతిషరత్న

**చండిక సాంబశివరావు**

M.A. Litt., M.A. Astrology



NIYA AND NIHAL PUBLICATIONS



NIYA AND NIHAL PUBLICATIONS



*With best compliments from :*

**CHANDIKA CONSTRUCTIONS**

HYDERABAD

వధూ వరులకు జాతక పొంతన,

ఫ్యామిలి కౌన్సిలింగ్,

వ్యాపార సంస్థలకు కలిసొచ్చే పేర్లు,

శుభముహూర్తాలు

మరియు

మీ సమస్యలకు జాతక రీత్యా

పరిష్కారాల కొఱకు

సంప్రదించండి.

**సెల్ : +91 9000145506**

**Sponsors/Clients can send their Payments to my Bank Account**

**CHANDIKA SAMBASIVA RAO**

ICICI Bank, S.R. Nagar Branch, Hyderabad.

Account Number: 007501520496

IFS Code: ICIC0000075



# భార్యా భర్తల వివాదాల అసలు రహస్యం





జ్యోతిషరత్న

**చండిక సాంబశివరావు**

M.A. Litt., M.A. Astrology



**నియా అండ్ నిహాల్ పబ్లికేషన్స్**

ఉండవల్లి సెంటర్, తాడేపల్లి మండలం,

గుంటూరు - 522 501

సెల్ నెం. : + 91 9000145506



ప్రథమ ముద్రణ: అక్టోబరు, 2019

ప్రచురణ : నియా అండ్ నిహాల్ పబ్లికేషన్స్



© చండిక సాంబశివరావు



ప్రతుల కొఱకు :

**నియా అండ్ నిహాల్ పబ్లికేషన్స్**

ఉండవల్లి సెంటర్, తాడేపల్లి మండలం,

గుంటూరు - 522 501

సెల్ నెం. : + 91 9000145506

ముద్రణ : మామిడి కృష్ణ, హైదరాబాద్. 9989993527




ఈ విషయాలకు సంబంధించిన వీడియోను చండిక వరల్డ్ యూట్యూబ్ చానల్‌లో చూడవచ్చును.

**CHANDIKA WORLD**
**YouTube Channel**

## మంచి ఆలోచనలు చేసేవారికి

## అన్నీ శుభాలే జరుగుతాయి

# భార్యా భర్తల వివాదాల వెనుక గల అసలు రహస్యం

పరిమాణంలో ఎక్కువ తక్కువలుండవచ్చునేమో గాని భార్యా భర్తల మధ్య తగాదాలు అనివార్యం. ఆ మాటకువస్తే బాగా దగ్గరగా ఉండే ఏ ఇద్దరి వ్యక్తుల మధ్యైనా అంతో ఇంతో పొరపొచ్చాలు రావటం సర్వసాధారణ విషయం. కాకపోతే పరిణితి గల భార్యా భర్తలు ఒకరి నొకరు అర్థం చేసుకుని ముందుకు కొనసాగుతూ ఉంటారు. అది సాధ్యం కాని వాళ్లు విడి పోవటం లేదా నిత్య సమరం చేసుకుంటూ జీవితం నరకం చేసుకుంటారు.

భార్యా భర్తల మధ్య అహం అనే కలుపుమొక్క విజృంభించి నట్లయితే ముందుగా వారిద్దరి మధ్య ప్రేమను తినేస్తుంది. ఇంట్లో పరిణితి గల పెద్దవాళ్లు లేదా వారి శ్రేయస్సును కోరే ఆత్మీయులు ఉంటే అనర్థాలు ముదరకుండా వారిద్దరి మనసులలో కాసిని మంచి ఆలోచనల విత్తనాలు నాటి వారి కాపురం చక్కబరుస్తారు. అలా కాని పక్షంలో భార్యాభర్తలు కలహాల మజిలీ దాటి పరస్పర ద్వేషం రగిలితే





అది హింసరూపం దాల్చటానికి ఎక్కువ కాలం పట్టదు. నేటి కాలం చాలా సాదారణ విషయాలకు కూడా అసహనంగా స్పందించటం, కొండంత కష్టమేదో వచ్చినట్లు చిత్తభ్రమకు లోనవటం ఎక్కువయ్యాయి. Prevention is better than cure అనే సామెతను దృష్టిలో ఉంచుకుని భార్యాభర్తల తగాదాల వెనుక గల మూల రహస్యం ఈ వ్యాసం ద్వారా తెలియజేసి తద్వారా సమాజంలోని భార్యాభర్తలు ముఖ్యంగా యువతీయువకులైన కాబోయే భార్యాభర్తలకు బలమైన అవగాహన కల్పించాలని నా ఆకాంక్ష.

సృష్టి పరిణామం వేగవంతమైందని తత్కారణంగా ఊహించని మార్పులు జీవితాలలో శరవేగంతో దూసుకు వస్తున్నాయనే వాస్తవం అందరూ గుర్తించి సర్వకాల సర్వఅవస్థలయందు ఏ సంఘటనకైనా వెంటనే రియాక్టవటమనే బలహీనతను అధిగమించి నిబ్బరంగా ఉండటం ముందుగా అలవరుచుకోవాలి. ఆ తర్వాత ఎవరెవరి అవకాశాలను, అవసరాలను దృష్టిలో ఉంచుకుని వారికి నచ్చిన శ్రేష్టమైన నిర్ణయం తీసుకునే అవకాశం ఎటూ ఉంటుంది. భార్యాభర్తల జీవన

ప్రయాణం కనీసంగా మూడు దశాబ్దాలు గరిష్టంగా ఐదు దశాబ్దాల వరకూ ఉంటుంది. ఇంతకు ముందే చెప్పినట్లు సృష్టి పరిణామం వేగవంతమైనందున రాబోయే రెండు దశాబ్దాలలో సమాజంలో ఎన్ని విప్లవాత్మకమైన మార్పులు వస్తాయో ఊహకు కూడా అందదు. సాంకేతికంగా భౌగోళికంగా ఎన్ని మార్పులొచ్చినా ఏ కాలంలోనైనా పటిష్టమైన వివాహ వ్యవస్థ ఆరోగ్యకరమైన సమాజానికి ఆలంబన అనే విషయం యుగాంతం వరకు వర్తించే మౌళిక సూత్రం. వివాహబంధం ద్వారా అభివృద్ధి చెందే కుటుంబ వ్యవస్థలో జన్మించిన శిషువుల పెంపకం సవ్యంగా బాధ్యతాయుతంగా ఉంటుందనేది జగమెరిగిన సత్యం. ఆహారం, నిద్ర, మైథునాలే మానవుని ప్రాథమిక అవసరాలు. ముఖ్యంగా మనిషి యొక్క ఆనందంలోని సింహభాగం అతని కుటుంబమే! జీవిత భాగస్వామి యొక్క ప్రాధాన్యత మహోన్నతమైనదనే సృహ ఈ జనరేషన్‌లో కల్పించాలనే నా తాపత్రయాన్ని పాఠకులందరూ గుర్తించగలిగితేనే అసలు రహస్యం మీరూ అర్థం చేసుకోగల్గుతారు.

భారతీయ కుటుంబ వ్యవస్థ గొప్పదైనందునే మనదేశం ఇప్పటికీ





ప్రపంచదేశాలను ఆకర్షించగల్గుతుంది, లేకుంటే ఏముందండీ ఇక్కడ అధిక జనాభా, పెదరికం, నిరక్షరాస్యత, అజ్ఞానం తప్ప. ఇక వివాహవ్యవస్థ, కుటుంబ వ్యవస్థ కూడా నాశనమైతే మనం మన దేశం పతనం కాక తప్పదు. చానల్సులో బ్రతుకు జట్కాబండి లాంటి ప్రోగ్రామ్స్, నగరాలలో కమర్షియల్ కౌన్సిలింగ్ సెంటర్లు, కోర్టులలో విడాకుల కేసులు, పోలీస్ స్టేషన్లలో గృహహింస కంప్లయింట్సు లేని ఒక మంచి సమాజాన్ని నేను కోరుకుంటున్నాను.

స్థూల ప్రపంచంలో మనం భద్రత కోసం మన ఉల్లాసం కోసం అనేక వస్తువులు కొనుగోలు చేస్తాం. అప్పటికి మనకు గల ఆర్థిక స్థోమతను బట్టి సమకూర్చుకోవటం, ఆర్థిక పరిస్థితి మెరుగయ్యాక పాతవి వదిలేసి కొత్తవి కొనుగోలు చేయటం మామూలు సంగతి. ఇంకా ఇంకా మెరుగైన ప్రొడక్ట్సు కోసం ఒక్కోసారి అవసరాన్ని వాయిదా వేసుకుని కొంచెం డబ్బు కూడబెట్టుకుని నచ్చిన బ్రాండును కొనుక్కునే సౌలభ్యం కూడా మనకు ఉంది. నిజం చెప్పాలంటే ఏరోజుకారోజు ప్రస్తుతం మార్కెట్లో ఉన్న మోడల్సు కొనలేకపోయాము అనే చింత

లేకుండా, ఇంకా ఇంకా కొత్త మోడల్సు, అప్‌గ్రేడ్ వర్షన్సు వస్తూనే ఉన్నాయి. అంటే ఆఫర్స్ అపరిమితం, టైమ్ అపరిమితం, మోడల్స్ అపరిమితం వీటికి అంతంలేదు. నిరంతర ప్రవాహం అంతరాయం లేకుండా. నేను చెబుతున్నది వస్తు ప్రపంచం గురించి.

***కాని స్నేహితులారా!***

జీవిత భాగస్వామి ఎన్నికలో ఇన్ని ఆప్షన్స్ కాని ఇంతటి వ్యవధి కాని ఉండవు. పరిమితమైన సంఖ్యలో ఉన్న వ్యక్తులలో నిర్ణీత కాలవ్యవధిలో ఎంపిక పూర్తి చేసుకోవలసి ఉంటుంది. ఉదాహరణకు మీరు **1994** లో పుట్టారనుకుందాం. ఇప్పుడు మీ వయస్సు **25.** మీరు పురుషులైతే **1995, 1996, 1997, 1998** మరియు **1999** సంవత్సరాలలో జన్మించిన యువతులలో ఒకరిని మీ జీవిత భాగస్వామిగా ఎన్నుకోవాలి. మీరు **1994** లో పుట్టిన స్త్రీ అయితే **1993, 1992, 1991** మరియు **1990** సంవత్సరములలో జన్మించిన యువకులలో ఒకరిని మీ జీవిత భాగస్వామిగా ఎన్నుకోవాలి. అంటే మీకున్న



భార్యా భర్తల వివాదాల వెనుక గల అసలు రహస్యం

ఆప్షన్స్ ఫిక్స్‌డ్. టైమ్ ఫిక్స్‌డ్. ఆప్షన్స్‌కు Expansion లేదు. టైమ్‌కు Extension లేదు. అప్పటికే సిద్ధంగా ఉన్న ప్రొడక్షన్‌లో మీ ఎన్నిక అనివార్యమే తప్ప, మరో నాలుగేళ్లు ఒక మంచి ప్రొడక్ట్ కోసం వేచి ఉండే అవకాశం మీకులేదు. ఒకవేళ మీరు జీవిత భాగస్వామిని ఎన్నుకోవటంలో జాప్యం చేస్తే ఉన్న వారిలో నిరంతరం కొంతమందికి వివాహాలు జరిగిపోతూ మీకు ఎంపిక ప్రక్రియ మరింత బలహీనపడుతుంది. అంటే సంబంధాలు వెతికే తొలినాళ్లలో **1000** మందిలో ఒకరిని ఎంపిక చేసుకునే సౌలభ్యం ఉండగా, అది ఏ యేటికాయేడు మరింత పలుచబడుతుంది. వెయ్యి మందిలో సాధ్యపడని మీ ఎంపిక వంద మందిలో ఎంపిక ఏం చేయగలరు?

సంబంధాలు బంధువుల ద్వారా వెతికనా, ప్రపోజ్ చేసి ప్రేమ సంబంధాలు వెతుక్కున్నా, మేట్రిమోనీల సంస్థలలో రిజిష్టరు చేసుకున్నా జీవిత భాగస్వామి ఎన్నికలో ఆప్షన్స్ పరిమితమని వంద శాతం మీకు నచ్చిన విధంగా జీవిత భాగస్వామి దొరికే అవకాశం అసాధ్యం అనే వాస్తవం ప్రతి ఒక్కరూ జీర్ణించుకోవాలి. ఎంపిక ప్రక్రియలో కంటికి

కనుపించని అవాంతరం మరొకటుంది. అసలు మీకు నచ్చిన వారు మిమ్మల్ని నచ్చుకోవాలని ఏముంది? మీకున్నట్లే అవతలి వారికి ఎన్నో కొలమానాలూ, కోరికలూ ఉంటాయి. అందుకే జీవిత భాగస్వామి ఎంపిక అంటూ పెద్దగా ఏమీ ఉండదు. ఒకరికి ఒకరు లభ్యమవుతారు అంతే !

ఒకవేళ ఒక మంచి ప్రొడక్టు Made for eachother లా అంటే ఒకరికోసం ఒకరు పుట్టారు అన్నట్లుగా మీకు అమ్మాయి దొరికింది లేదా అబ్బాయి దొరికాడనుకుందాం.

పెళ్లయిన నాలుగేళ్ల వరకు మీరు పండగ చేసుకున్నా ఇక ఆ తర్వాత బేదాభిప్రాయాలు తలెత్తకుండా ఉండటం అసాధ్యం. ఎందుకంటే ఇంతకు ముందే చాలా వివరంగా చెప్పినట్లు మార్పులు చాలా వస్తాయి. అవికూడా వేగవంతంగా దూసుకొస్తాయి.

ఉదాహరణకు కొన్ని సంవత్సరాలు గడిచిన దాంపత్యంలో తొలినాళ్లలో ఉన్న శారీరక ఆకర్షణ తగ్గుతుంది. సరే, స్థూలకాయం





రాకుండా శరీరాన్ని పొందికగా ఉంచుకుని ముఖానికి ఫెయిర్ అండ్ లవ్లీ రాసుకుని ఆకర్షణ నిలుపుకున్నా కాన్పులు, పిల్లల బాధ్యతలు, ఉద్యోగాల కారణంగా వలసలు ఇత్యాది ప్రాధాన్యతల వలన కూడా మార్పులు అనివార్యం. వీటన్నిటి మాట అలా ఉంచితే చిన్నదైన మనిషి జీవితంలో ఒక దశాబ్ధం అనేది పెద్దకాలం. జీవిత భాగస్వామి తొలినాళ్లలో అప్పటి మానసిక పరిస్థితికి అనుగుణంగా ఒకరికి ఒకరు నచ్చినా, కాలక్రమంలో ఇద్దరిలోనూ పరిణితి ఒకే రకంగా కొనసాగదు. పరిణితిలో గల వ్యత్యాసం కారణంగా భార్యభర్తలలో ఒకరికి ఎంతో ప్రయారిటీగా కనిపించిన విషయం మరొకరికి అల్పంగా తోచవచ్చును. నువ్వు మారిపోయావు అని ఒకరినొకరు నిందించుకోవటం వలన ప్రయోజనం ఉండదు. ఏ ఇద్దరిలోనూ పరిణితి సమవేగంగా ఉండదు. వారి వారి విద్యార్హతలు, చేసే ఉద్యోగాలు, చదివే పుస్తకాలు, పరిచయాలు, ఉండే పరిసరాలు, ఒకరు బిజీ మరొకరు ఖాళీగా ఉండటం, అభిరుచులు, జన్మ సంస్కారం ఇత్యాది అంశాల కారణంగా కశ్చితంగా ఇరువురి మధ్య పరిణితిలో హెచ్చుతగ్గులు అనివార్యం.

అయితే భార్యాభర్తలలో అధికంగా పరిణితి సాధించిన వారు అది భర్త గావచ్చు లేదా భార్య గావచ్చు భాగస్వామి విషయంలో సానుభూతితో సంయమనంగా వ్యవహరించి అదనంగా బాధ్యత తీసుకోవలసి ఉంటుంది.

భార్యాభర్తలు ఒకరికొకరు ఉపయోగం అనే నిజాన్ని అర్థం చేసుకుని సదరు వ్యక్తి వలన కొన్ని భరించ వలసి వస్తే సర్దుబాటు చేసుకుని జీవనయాత్ర కొనసాగించాలి.

బ్రేకప్స్ అనేవి స్నేహానికి, ప్రేమలకు సూటయినట్లు వివాహ బంధాలకు సూటుకావు. Marriages are made in heaven అనే మాటలో వాస్తవం ఉంది.

చాలామంది మనసులో అనుకోవచ్చు. కొంతమంది బాహాటంగా వ్యక్తం చేయవచ్చు. ఈ వ్యక్తిని వివాహం చేసుకోకుండా అప్పట్లో మరొక వ్యక్తిని చేసుకుని ఉంటే బ్రతుకు బెటర్‌గా ఉండేదికదా అని అనిపించవచ్చును. సినిమాలలో కమేడియన్ భార్యభర్తల మధ్య





సంభాషణ కూడా మీరు చూసి ఉంటారు. అది కామెడీగా అనుకోవటమేగాని రహస్యం అది కాదు. మీరు ఎవరిని చేసుకున్నా కాలంతో వచ్చే పరిణామం కామన్. పరిణితిలో వ్యత్యాసం, పరిస్థితులలో వ్యత్యాసాలే భార్యభర్తల వివాదాల వెనుక ఉన్న అసలు రహస్యం.

వివాహ కాలం నాటి వధూవరుల పరిణితి స్థిరంగా అలాగే ఉండటమనేది జరిగే విషయంకాదు. మీరు ఎవరిని చేసుకున్నా ఒకేలా ఉంటుంది. కావున ఇకనైనా వివాహ బంధాన్ని గౌరవించండి. కట్టుబడి ఉండండి. సమాజాన్ని ఉద్ధరించటానికి కాదు సుమా! మిమ్మల్ని మీరు ఆనందంగా ఉంచుకోవటానికే ఈ రహస్యం. మీ జీవన ప్రయాణం సంతోషంగా సాగాలని కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తున్నాను.

మీ సమస్యలకు జాతక రీత్యా పరిష్కారాల కొఱకు సంప్రదించండి.
సెల్ : +91 9000145506



# వధూ వరుల జాతక పొంతన



# Horoscope Match Making

ఈ విషయాలకు సంబంధించిన వీడియోను చండిక వరల్డ్ యూట్యూబ్ చానల్‌లో చూడవచ్చును.

**CHANDIKA WORLD**
**YouTube Channel**

తప్పు ఒప్పులు నిర్ణయించటం
తలకు మించిన పని

ఇచ్చి పుచ్చుకోవాటాలు సవ్యంగా ఉంటే
అంతరంగం పరిశుద్ధమవుతుంది

# వధూవరులకు జాతకపొంతన

ఏలినాటి శని గురించి భిన్న కోణంలో నా విశ్లేషణ చూసి సంతృప్తి చెందిన ఔత్సాహికులు, ప్రత్యేకించి జ్యోతిష విభాగానికి సంబంధించి నా నుండి మరిన్ని విషయాలు రావాలని అభిలషించటం సహేతుకమే. జ్యోతిషంలో చాలా ఎక్కువ మంది ఆసక్తి చూపిస్తున్న అంశం వధూవరులకు జాతక పొంతన. తమ పిల్లలకు పెళ్లి సంబందాలు వెతుకులాట సమయంలో జాతకాల మ్యాచింగ్ అవుతున్నదీ లేనిదీ పరిశీలించుకున్నాకే తర్వాత విషయాలకు ప్రాధాన్యత నిస్తున్నారనేది నేటి వాస్తవం.

అయితే వారికి పరిచయం ఉన్న ఎవరో ఒక జ్యోతిష్కుడిని సంప్రదించటం మంచిదేకాని ఇటీవల చాలామంది జ్యోతిష్కుడిని కలవకుండా వెబ్‌సైట్ల ద్వారా వాళ్లే గుణపొంతన పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటున్నారు. ఇది మంచి పరిణామం ఎంతమాత్రం కాదు. అందుకని అందరకీ ఉపయుక్తంగా ఉంటుందని ఈ అంశం





మీద వీడియో చేసి చండిక వరల్డ్ యూట్యూబ్ చానల్‌లో ఉంచడం జరిగింది. ఆసక్తి గలవారు ఆ వీడియోను చూసి ఆలకించవచ్చును.

ఈ సంధర్భంగా మానవ జీవితంలో తేటతెల్లమయ్యే ఒక రహస్యం ఇక్కడ ప్రస్తావిస్తాను. మనుషులు ఒకరి మాట ఒకరు వినరనేది వాస్తవం. భౌతికంగా ఒకరికొకరు సహకరించుకునే విధానాన్ని నేను సందేహించటం లేదు. కాని మనిషికీ మనిషికీ మధ్య విభిన్న వ్యత్యాసాలతో గూడిన ఐడియాలజీ అంటూ ఒకటుందిగా. ఈ భూమ్మీద ఎన్నో కోట్ల మంది మనుషులు ఉన్నప్పటికీ ఎవరికివారు విభిన్నమైనవారే. ఎవరి జీవన ప్రయాణం వారిదే. ఆ ప్రయాణానికి అనుగుణంగా అభిప్రాయాలూ ఉంటాయి. అవసరాలే మనుషలను వివధ మజిలీలలో వివిధ వ్యక్తులతో ముడిపెట్టి అప్పటికి మాట వినేటట్లు చేస్తాయి. వృత్తి, వ్యాపార, సామాజిక సంబందాలలోకూడా పరస్పర అవసరాలను బట్టి మరియు వారివారి వ్యక్తిగత పరిణితిని బట్టి కాలాన్ని నెట్టుకువస్తుంటారు.

కాని రక్తం ఉరకలు వేస్తూ ప్రాయం దూకుడమీద ఉన్న అంతగా పరిణితి ఏర్పడని నవ దంపతుల మధ్య ఒకరిమాట మరొకరు కాదనే రీతిలో ఉంటే ఆ సంసారం ఎన్నాళ్లు ఎన్నేళ్లు కొనసాగుతుంది? అందుకే ఈ జాతక పొంతనాలు.

జాతకాలు చూసుకుని చేసుకుంటే వధూవరుల మధ్య సఖ్యత ఉంటుందని గ్యారంటీ ఉంటుందా? అని మీరు ప్రశ్నిస్తారు. ఆకశ్మిక మనస్పర్థలు రావని మనం చెప్పలేము గాని, ఎవో చిన్న చిన్న తగాదాలు వచ్చినా ఒకరితో ఒకరు సర్దుకు పోయే వీలు ఈ పొంతనాలవలనే సాధ్యం. ఒకవేళ పూర్తిగా వివాహబంధం విశ్ఛిన్నమైన సంధర్భాలు ఏర్పడితే వారివారి వ్యక్తిగత ప్రారబ్ధకర్మ కారణంగా భావించాలి.

*ఏది ఏమైనా అసలు జాతక పొంతనాలు చూసుకోకుండా రిస్కు తీసుకునేకంటే పొంతనాలు చూసుకోవటం వలన రిస్కు శాతం తగ్గుతుందిగా. ఇలా చూసుకోవటం వలన నష్టం కూడా ఏమీలేదు.*

ఈ పొంతనలు ప్రధానంగా ప్రాచుర్యం పొందినవి ఎనిమిది విధాలు. వర్ణకూటం, వశ్యకూటం, తారాకూటం, యోనికూటం, గ్రహమైత్రి, గణకూటం, రాశికూటం, నాడీకూటం – ఒక్కొక్క పొంతనకు





గరిష్ట గుణాలు వర్ణకూటానికి 1, వశ్యకూటానికి 2, తారాకూటానికి 3, యోనికూటానికి 4, గ్రహమైత్రికి 5, గణకూటానికి 6, రాశికూటానికి 7, నాడీకూటానికి 8. మొత్తం 36 గరిష్ట గుణాలు. మామూలు పరిభాషలోమార్కులు అనుకుందాము.

**36 గుణాలకు 18 దాటితే శుభప్రదం అనేది సామాన్యంగా అందరూ భావించేది.**

ప్రారంభంలో నేను ఉదహరించినట్లు చాలామంది వెబ్‌సైట్లలోనూ స్వంత కంప్యూటర్సులో సాఫ్ట్‌వేర్ లోడు చేసుకుని 36 గుణాలకు 18 పైన వ స్తే సంబంధం మ్యాచింగ్ కుదిరిందనీ, 18 కన్నా తక్కువ గుణాలు వస్తే కుదరలేదనీ తామే ఒక నిర్ణయానికి వస్తున్నారు.

ఇక్కడ కీలకమైన విషయం ఏమంటే మరీ అధమంగా 15, 14, 13 ఇంకా తక్కువ వస్తే నేనయినా పొంతన కుదరలేదని నిర్ణయిస్తాను. కాని 18 పైన వస్తే పొంతన కుదిరిందని మాత్రం నిర్ణయించను. ఎందుకంటే ఆ తరువాత చూడవలసిన అంశాలు చాలా ఉన్నాయి.

**ఈ ఎనిమిది కూటలతో గూడిన 36 గుణాలు పరిశీలించటమనే "ప్రక్రియ" వధూవరుల జాతక పొంతనలో**

**ప్రాథమిక పరీక్షమాత్రమే.** ఇంతకు ముందు చెప్పినట్లు ఈ ప్రాథమిక పరీక్షలో గుణాలు తక్కువ వచ్చినందున, ఇంక తర్వాత చూడనవసరం లేదు కావున మ్యాచింగ్ కాలేదని డిసైడ్ చేస్తాను. కానీ 18 పైన వస్తే ఆ తదుపరి పరీక్షలు చాలా ఉన్నాయి.

వధూవరుల జాతక చక్రాలు విడి విడిగా పరిశీలించటం; నడుస్తున్న మహర్దశలు, చతుర్ధ భాగాదిపతుల బలాలు, ధన యోగం, సంతాన యోగం, సుఖ యోగం, రాజయోగం మొదలైన పలు యోగాలు ఇరువురి జాతకాలు పరిశీలించి సమన్వయం చేయటం, కళత్రాధిపతి, కళత్రకారకుడైన శుక్రుని స్థితిగతులు, వరుని యొక్క వృత్తి బలం, జాతకరిత్యా తల్లిదండ్రుల ఆశీస్సులు, ఇరువురి నక్షత్రాలు, నక్షత్రాధిపతుల బలా బలాలు. మరీ ముఖ్యంగా వివాహమైన తొలి పది సంవత్సరాలు సౌఖ్యంగా ఉంటుందా? కుజదోషం, కళత్రదోషం, కాలసర్పదోషం లాంటి ఏమైనా ఉన్నాయా?

ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉంది. అందుకే వధూవరుల జాతక పోంతన అర్హత కల్గిన ప్రొఫెషనల్ ఆస్ట్రాలజర్ నిర్ణయించటమే సబబు.





*వధూవరుల జాతక పొంతన గురించి నన్ను సంప్రదించవలసిన వారు వధూవరుల పుట్టిన తేది, పుట్టిన ఊరు, పుట్టిన, సమయం వివరాలు నాకు మెసేజ్ చేసి, కన్సల్టేషన్ ఫీజు నా బ్యాంకు అకౌంటులో జమచేసి ఆ వివరాలను నాకు వాట్సప్‌లో పంపించిన యెడల, తదుపరి మీకు ఇవ్వబడిన సమయంలో ఫోన్‌లోనే నాతో మాట్లాడవచ్చును. దూర ప్రాంతాలనుండి వచ్చి వ్యక్తిగతంగా సంప్రదించనవసరం లేదు. అయినప్పటికీ నన్ను వ్యక్తిగతంగా సంప్రదించాలని ఆసక్తి గలవారు నా అపాయింటుమెంటు తీసుకుని కలవవచ్చును.*

మీ సమస్యలకు జాతక రీత్యా పరిష్కారాల కొఱకు సంప్రదించండి.

సెల్ : +91 9000145506

# ఏలినాటి శని గురించి నమ్మదగిన నిజాలు



ఈ విషయాలకు సంబంధించిన
వీడియోను చండిక వరల్డ్ యూట్యూబ్
చానల్‌లో చూడవచ్చును.

**CHANDIKA WORLD**
**YouTube Channel**

మాటలలో తప్పులుంటాయేమో గాని
మౌనంలో ఏ ఇబ్బందులూ ఉండవు

వినడం లేకుండా ఎప్పుడూ
చెప్పడమే ఉంటే
కొన్నాళ్లకు చెప్పిందే చెప్పటమవుతుంది

# ఏలినాటి శని - నమ్మదగిన నిజాలు

జాతకచక్రంలో చంద్రుడున్న రాశి మరియు చంద్రస్థితికి ఇరువైపుల ఉన్న రెండు రాశులలో శని సంచరించే కాలాన్ని జ్యోతిష పరిభాషలో ఏల్నాటిశని అంటారు. శనిగ్రహ సంచారం ఒక్కరాశిలో రెండున్నర ఏళ్లుగా మొత్తం మూడు రాశులలో ఏడున్నర సంవత్సరాలు శని సంచారం ఉంటుంది. ఈ సమయంలో నానా విధమైన కష్టాలు, అశుభాలు జాతకునికి కలుగతాయని జ్యోతిష్కులు, పంచాంగకర్తలు సమాచారాన్ని సాధారణ జనానికి సైతం అర్ధమయ్యేలా భయంకరంగా వ్యాప్తి చేశారు. ఇక చంద్రునికి అష్టమంలో శని సంచరించే కాలాన్ని అష్టమశని పేరుతో రెండున్నర సంవత్సరాలూ చంద్రునికి నాల్గవ ఇంట్లో శని సంచరించే కాలాన్ని అర్థాష్టమ శనిపేరుతో రెండున్నర సంవత్సరాలూ దోషకాలంగా అందరూ భావిస్తున్నారు. ఇప్పుడు మరొక దృష్టితో పరిశీలిద్దాం. ఏ జాతకంలోనైనా జన్మకాల శని, మరలా అదే రాశికి చేరుకోవటానికి 30 సంవత్సరాలు పడుతుంది. అంటే ఒక మనిషి జీవితకాలం సగటున 60 సంవత్సరాలు పైనే అనుకున్నా శనీశ్వరుడు రెండు ఆవృత్తాలు సంచరించటం ఖాయమన్నమాట.





అంటే ఏలిననాటి శని రెండు సార్లు కలిపి 15 సంవత్సరాలు. అష్టమశని రెండు సార్లు కలిపి 5 సంవత్సరాలు అర్ధఅష్టమ శని రెండు పర్యాయములు కలిపి 5 సంవత్సరాలు వెరసి ప్రతి మనిషి జీవితంలో 25 సంవత్సరాలు శని ప్రభావం ఉంటుందనేగా అర్ధం. ఈ లెక్కన సగం జీవితం కష్టాలు, కన్నీళ్లు, అశుభ ఫలితాలు ఉంటాయా? ఒకవేళ ఇది నిజమే అనుకున్నా అందరికీ వర్తించే ఫలితమయినపుడు ప్రత్యేకించి ఆందోళన పడవలసిన అవసరం ఏముంది? అందువలన అష్టమశని, అర్ధాష్టమ శని, ఏలిననాటి శని వీటి గురించి జ్యోతిష్యులు పదేపదే ప్రస్తావించడం సహేతుకం గాదు.

జ్యోతిష్కుడు జాతకునికి ఫలితం చెప్పటమనే ప్రక్రియను కర్తవ్యబోధగా మలచుకోవాలి. ఉదాహారణకు జాతకంలో జ్యోతిషశాస్త్ర సూత్రాల ప్రకారం వివాహయోగం లేదనుకుందాం. జ్యోతిష్కుడు పాత సూత్రాలతో బందీ అయిన మానసిక స్థితిలో వివాహం అవదు అని చెప్పడం బాధ్యత అనిపించుకోదు. వివాహం ఎందుకు అవటంలేదో వాస్తవ పరిస్థితులను హేతువాద దృష్టితో పరిశీలించాలి. జాతక చక్రంలో బలహీనపడిన గ్రహాలను పరిశీలించి బలోపేతం అయ్యేందుకు సూచన ఇవ్వాలి.

జ్యోతిష్కుడు మనసా, వాచా, కర్మణా ఆ జాతకునికి వివాహం కావాలని సంకల్పించాలి. ఈ సంకల్పం దోషరహితంగా ఉంటే ఈ బలంతో జాతకునికి ఖచ్చితంగా వివాహం అవుతుంది. ఇదే కొత్త జ్యోతిషం. నిజానికి ఈ విషయాలన్నీ గూడా మన శాస్త్రాలలో ప్రస్తావించబడి ఉన్నవి. జ్యోతిష్కుడికి మంచి మనసు, తెలివి, అవగాహన ఉండి జ్యోతిషాన్ని జీవనోపాధిగా స్వీకరించకుండా సమాజ పునర్నిర్మాణం కోసం వృత్తిగా స్వీకరించినట్లయితే సత్ఫలితాలను సాధించవచ్చును. విశ్వవిద్యాలయాలు కూడా పరీక్షలు పెట్టి కొత్త వ్యక్తులను తయారుచేయటంతో సరిపెట్టకుండా నిరంతర పరిశోధనలతో "కొత్త జ్యోతిషం" అభివృద్ధి చెందేలా చూడాలి.

జ్యోతిషం కాంతి శాస్త్రం. కాంతికి పరావర్తనం చెందే గుణం ఉందని మనకు తెలుసు. ఈ కారణంగానే మనుషులు ఒకరివలన ఒకరు ప్రభావితమవుతున్నారు. అలాగే చదివే పుస్తకాలు, చూసే దృశ్యాలు, వినే మాటలు, పరిసరాలు మనుషులమీద ప్రభావం చూపటం కూడా తెలిసిన విషయమే. అయితే ప్రభావితం చేస్తున్న అంశం తాలూకు భావపరంపర గ్రహ కారకత్వమే. అంటే ఒక వ్యక్తి తన జాతకరీత్యా సంక్రమించిన ఒకనొక భావాన్ని కలిగి వుండాల్సింది, దీనికి అతీతంగా





మరొక భావ ప్రేరణకు లోనయి తాత్కాలికంగానైనా కొత్త వ్యక్తిగా రూపాంతరం చెందుతున్నాడని అర్థం.

సుదీర్ఘమైన ఈ జీవితంలో సాధన ద్వారా, సజ్జనుల సాంగత్యం ద్వారా అనేక మార్పులకు అవకాశం ఉండగా, భవిష్యత్తు ఇలాగే ఉండి తీరుతుందని పాతసూత్రాల ఆధారంగా తేల్చి చెప్పటం సరికాదు. నుదుటిరాత మార్చలేమనే ఒక శాశ్వత స్థిర అభిప్రాయంతో మనస్సును బంధీ చేయటం వలన, నిరాశ నిస్పృహలు అభివృద్ధి చెంది జీవితం కల్లోలం అవుతుంది. ఎప్పుడైనా ఎక్కడైనా సర్వకాల సర్వ అవస్థల యందు తన భవిష్యత్తు తానే నిర్ణయించుకునే అవకాశం ప్రతి మనిషికీ ఉంది. ఇందుకు జ్యోతిష్యులు జాతకులకు సహకరించాలి. రత్నాల వర్తకులతో కమీషన్ మాట్లాడుకోవడం గాక, రత్నాలు పెట్టుకుంటే లక్షలు లక్షలు వచ్చి పడతాయనే వ్యాపారుల ప్రకటనలను ముక్తకంఠంతో ఖండించాలి. ఇందుకు భిన్నంగా జీవించినట్లయితే అంటే ఎదిరించలేకపోయినా చెడుకు సహకరించినట్లయితే ఆయా జ్యోతిష్కులు ఫలితం అనుభవించటానికి సిద్ధంగా ఉండాలి. మహాదశనాధునికి అంతర్థరానాధునికి షష్టాష్టకం మరియు ఏలిననాటి శని ఉన్న జాతకుడు

ఆనందంగా జీవించటం ఈ వ్యాసకర్తకు తెలుసు.

కొత్త జ్యోతిషం అంటే లేనిది చెప్పమని ఉద్దేశం కాదు. పాత సూత్రాలతో బంధీ అయి మనస్సుతో జ్యోతిష్కుడు జాతకునికి చెడ్డ ఫలితం నిర్దేశించకుండా మంచి ఫలితాన్ని సాధించటానికి నూటికి నూరుశాతం సంకల్పించటమే కొత్త జ్యోతిషం. జాతకుని మనస్సు సంపూర్ణంగా ప్రక్షాళనమైతే పారదర్శకతతో వ్యవహరించినట్లయితే జాతకునికి అంతా శుభమే జరుగుతుంది. అయితే జాతకచక్రం, రాశిచక్రంలోని గ్రహస్థితులను విస్మరించమని చెప్పటం నా ఉద్దేశం కాదు. ఇలాగైతే ఇక జ్యోతిషం గురించి మాట్లాడేందుకు ఏముంటుంది? తన గురించి తాను తెలుసుకోవడమే జ్ఞానం. జాతకుడు తన పరిమితులను శక్తియుక్తులను అంచనా వేసుకోగలగాలి. ఈ విషయంలో జ్యోతిష్కుడు జాతకునికి హితోభిలాషిగా వ్యవహరించాలి.

సంకల్ప బలంతో సొరవిత్తం నాటి ఒక గంప సొరకాయలను విజయవంతంగా పండించగలం. కాని వేపవిత్తనం నాటి పూజ పునస్కారాలు జపతపాదుల ద్వారా సొరపంటను పండించలేము గదా! జాతక పరిశీలన కూడా ఇలాంటిదే. మనిషి మనస్సు తాను తీసుకునే





ఆహారం కారణంగా ఏర్పడుతుంది. పంచేంద్రియాల ద్వారా మనం లోపలికి తీసుకునే ప్రతీదీ ఆహారమే. కంటితో చూసే దృశ్యం, చెవితో వినే శబ్దాలు, సంభాషణలు, ముక్కుతో ఆఘ్రాణించే వాసన, నాలుకతో చప్పరించే పదార్థాలు, స్పర్శద్వారా కలిగే స్పందన వీటన్నింటి యొక్క కలయిక వలన మనసు ఏర్పడుతోంది.

నిరంతరం రూపాంతరం చెందటానికి అవకాశమున్న ఈ ఆధునిక సమాజంలో జన్మకాల గ్రహస్థితుల ఆధారంగా భవిష్యత్తు ఇలాగే జరుగుతోందని చెప్పటం సరికాదు. జాతకచక్రంలోని గ్రహస్థితి గతులు, గోచార గ్రహాలు, జాతకుని చుట్టూ ఉన్న పరిసరాలు ఇవన్నీ భవిష్యత్తు నిర్ణయించటంలో ప్రాధాన్యం కలిగి ఉన్న అంశాలు.

ఏదైనా జ్యోతిష్కుడు నిత్యనూతనంగా ఆలోచించటం, మెదడును కొత్త విషయాలు అందుకోవటానికి సిద్ధం చేయటం, త్రికరణ శుద్ధిగా జాతకుని శ్రేయస్సును కోరటం విధిగా చేయాలి. లేదా జ్యోతిషానికి దూరంగానైనా ఉండాలి.




ఈ విషయాలకు సంబంధించిన
వీడియోను చండిక వరల్డ్ యూట్యూబ్
చానల్‌లో చూడవచ్చును.

**CHANDIKA WORLD**
**YouTube Channel**

**అవసరాలను బట్టి**

**సంబంధ బాంధవ్యాలుంటాయి**

**ఆత్మీయతలు, ఆప్యాయతలు**

**తాలింపు గింజల్లా అదనపు రుచినిస్తాయి**

**కాని వట్టి తాలింపు గింజలు తింటానికి**

**పనికి రానట్లే ఆత్మీయతలు, ఆప్యాయతలు**

**అవసరాలు లేనిచోట రాణించవు**

# మీకు మంచి భవిష్యత్తు

ఆది మానవుడి నుండి నేటి ఆధునిక మానవుడి వరకు జరిగిన చరిత్ర పరిణామక్రమం పరిశీలించినట్లయితే, మనిషి జీవితం ఎప్పటికప్పుడు **"Better Future"**లోకి వెళుతున్నట్లు స్పష్టమవుతూనే వుంది. ఇది మానవుని నిరంతర కృషి యొక్క ఫలితానికి నిలువెత్తు సాక్ష్యం.

ప్రశాంత చిత్తంతో ఆలోచించినట్లయితే, మనిషి జీవితంలో **"టైమ్ బాగోకపోవటం"** అంటూ ఏమీ లేదు. సాధ్యాసాధ్యాలతో నిమిత్తం లేకుండా, సహజ పరిణామాలను విశ్లేషించుకోకుండా, స్వీయ తప్పిదాలను అంగీకరించలేనితనంతో తామసుడు తనకు తాను కష్టపెట్టుకొనే **"ప్రక్రియ"** టైమ్ బాగోకపోవటంగా భావించాలి. నిజానికి సాత్వికానికి టైమ్ బాగోకపోటం ఎప్పటికీ ఉండదు. జీవితంలో ఒడిదుడుకులున్నప్పటికీ సాత్వికుడు వాటిని సహజంగా తీసుకొని ఆత్మవిశ్వాసంతో సంయమనంతో అధిగనిస్తాడు. అందుకే సాత్వికానికి నిత్యానందమే !





సాత్వికమైనా, తామసమైనా సంకల్పం మాత్రం మనిషి ఆలోచనల నుండి ఉద్భవించినదే. ఆలోచనలు గ్రహప్రభావ జనితాలు. గ్రహాలు శక్తివంతమైనప్పుడు, శక్తివంతమైన గ్రహకాంతిని తనలో ఇముడ్చుకున్న మనిషిని కూడా శక్తిమంతుడుగానే భావించాలి. శక్తిమంతుడైనందునే మానవుడు ఎన్నో అద్భుతాలు సాధించి మహనీయుడైనాడు.

తామస జనులంతా కూడా సాత్వికంగా మారి జగమంతా వసుదైక కుటుంబంగా వర్ధిల్లాలనే సదుద్దేశంతోనే మన పూర్వీకులు గురుకుల వ్యవస్థ రూపొందించారు. విశ్వంలో పరిమాణపరంగా అత్యంత పెద్దగ్రహం గురుడు. జ్యోతిష పరంగా గురుడు శుభగ్రహం. సాత్వికం గురుగ్రహ ప్రభావ జనితం. తామసం కుజగ్రహ ప్రభావ జనితం. తామసుడు బాల్యం నుండి యౌవనకాలం వరకు విద్యాభ్యాస నిమిత్తం గురువుతో సన్నిహితంగా ఉండటం వలన గురువు యొక్క కాంతి ప్రసరింపబడి తామసునిలో కూడా సాత్వికాంశ ప్రవేశపెట్టబడుతున్నది. తద్వారా భవిష్యత్తులో తన నైజగుణాన్ని (జన్మకాల గ్రహస్థితి వలన

ఏర్పడిన సహజ ప్రవృత్తి వదులుకోలేకపోయినా, గురువు నుండి తీసుకోబడిన కాంతి అతడిని విపరీత పోకడలకు పోకుండా అదుపులో ఉంచుతుంది. అందుకే విద్యాబుద్ధులు అనే నానుడి ఏర్పడింది. సమతుల్యతతో గూడిన ఆరోగ్యవంతమైన సమాజం, విద్యావ్యవస్థ సవ్యంగా ఉన్నప్పుడే సాధ్యం.

వ్యక్తుల మధ్య వైరుధ్యం ఉన్నప్పటికీ, మానవజాతి **"Better Future"** లోకి వెళుతూనే ఉందని ముందే చెప్పటం జరిగింది. దీనికి కారణంకూడా గ్రహస్థితే. ఖగోళంలో ఉన్న సాత్వికత ఇచ్చే గురుగ్రహం అన్ని గ్రహాలకన్నా పెద్దదిగావటమే. దీనివల్ల తెలిసేదేమంటే సాత్వికానికే **"Better Future"**. మంచివాడిదే కాలం. అందుకే లలిత కళలకు చెందిన సమస్త ప్రక్రియల కథావస్తువుల న్నింటిలోనూ ముగింపు మంచికే విజయం లభించటంగా చూపించటం జరుగుతుంది.

జ్యోతిషం కాంతి శాస్త్రం. అందువలనే దృశ్యం, శబ్దం, స్పర్షల ద్వారా మనుషులు ఒకరివలన ఒకరు ప్రభావితం అవుతున్నారు.





బలమైన గ్రహకాంతిని తనలో ఇముడ్చుకున్న శక్తిమంతుడైన మనిషి సహజంగానే అనేక మందిని ప్రభావితం చేయగలడు.

అయితే ప్రభావితుడయే వ్యక్తిలో సదరు **"అంశ"** లేశ మాత్రంగా ఉన్నా ఈ ప్రక్రియ సులభతరమవుతుంది. వ్యక్తిలో ఏదైనా సాధించాలనే తపన ఉన్నట్లయితే, జన్మకాల గ్రహ స్థితుల ద్వారా స్వీయ పరిమితులను అర్థం చేసుకుని, ప్రొఫెషనల్ ఎడ్వయిజర్‌తో సాన్నిహిత్యం, చర్చలద్వారా మెరుగైన ప్రణాళికలు రూపొందించుకొని, వృత్తి వ్యాపార ఉద్యోగాలలో నిర్ణీత లక్ష్యాలను సునాయాసంగా చేరుకోవచ్చును. జ్యోతిషం కేవలం భవిష్యత్తు తెలియజేసే శాస్త్రం కాదని, కోరుకున్న భవిష్యత్తు రూపొందించుకోవటానికి ఈ కాంతి శాస్త్రం ఖచ్చితంగా ఉపయోగ పడుతుందనే ప్రాథమిక సూత్రం ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలి.

మనుషులు ఒకరి వలన ఒకరు ప్రభావితమవటం అనుభవంలో అందరూ అంగీకరించగలిగే వాస్తవం. అలాగే చదివే పుస్తకాలు, చూసే దృశ్యాలు, వినే మాటలు, పరిసరాలు మనషుల మీద ప్రభావం చూపటం కూడా తెలిసిన విషయమే. అయితే ప్రభావితం చేస్తున్న

అంశం తాలూకు భావ పరంపర గ్రహకారకత్వమే !

అంటే ఒక వ్యక్తి తన జాతకరిత్యా సంక్రమించిన "ఒకానొక" భావాన్ని కలిగి ఉండాల్సింది, దీనికి అతీతంగా మరొక భావ ప్రేరణకు లోనయి తాత్కాలికంగానైనా కొత్త వక్తిగా రూపాంతరం చెందుతున్నాడని అర్థం.

ఈ తాత్కాలిక అనుభూతిని, తన సహజ ప్రవృత్తిని – ఈ రెండింటికీ గల వ్యత్యాసం వ్యక్తి గుర్తించగలిగాడంటే, యోగదశ ప్రారంభమైనట్లే ! తనను తాత్కాలికంగానైనా ప్రభావితం చేసిన భావనా తరంగాలు శాంతి సౌఖ్యాలతో గూడిన అభివృద్ధినిస్తున్నట్లయితే వాటిని ప్రయత్న పూర్వకంగా తలపులలో నింపి, నిరంతర సాధనతో సదరు వ్యక్తి కొత్త నైజం సంతరించుకుంటాడు.

సుదీర్ఘమైన ఈ జీవితంలో సాధన ద్వారా, సజ్జనుల సాంగత్యం ద్వారా అనేక మార్పులకు అవకాశం ఉండగా, భవిష్యత్తు గురించి ఆందోళన పడటం సరికాదు.





నుదుటి రాత మార్చలేమనే ఒక శాస్వత స్థిర అభిప్రాయంతో మనస్సును బందీ చేయటం వలన, నిరాశ నిస్పృహలు అభివృద్ధి చెంది జీవితం కల్లోలమవుతుంది. ఎప్పుడైనా, ఎక్కడైనా సర్వకాల సర్వఅవస్థలయందు తన భవిష్యత్తు తానే నిర్ణయించుకొనే అవకాశం ప్రతీ మనిషికీ ఉంది.

సామరస్యంతో గూడిన వైవాహిక జీవితం, అభివృద్ధితోగూడిన వృత్తి జీవితం – ఈ రెండింటి గురించి **నన్ను సంప్రదించవలసిన వారు పుట్టిన తేదీ, పుట్టిన ఊరు, పుట్టిన, సమయం వివరాలు నాకు మెసేజ్ చేసి, కన్సల్టేషన్ ఫీజు నా బ్యాంకు అకౌంటులో జమచేసి ఆ వివరాలను నాకు వాట్సప్‌లో పంపించిన యెడల, తదుపరి మీకు ఇవ్వబడిన సమయంలో ఫోన్‌లోనే నాతో మాట్లాడవచ్చును. దూర ప్రాంతాలనుండి వచ్చి వ్యక్తిగతంగా సంప్రదించనవసరం లేదు. అయినప్పటికీ నన్ను వ్యక్తిగతంగా సంప్రదించాలని ఆసక్తి గలవారు నా అపాయింటుమెంటు తీసుకుని కలవవచ్చును.**

# KARMA

## RESPONSIBILITY

# బ్రతకటం అంటే బాధ్యతలు నిర్వర్తించటమే...




ఈ విషయాలకు సంబంధించిన వీడియోను చండిక వరల్డ్ యూట్యూబ్ చానల్‌లో చూడవచ్చును.

**CHANDIKA WORLD**
**YouTube Channel**

# గతం గుర్తుక వచ్చే వ్యవధిలేని వర్తమానమే విజయవంతమైన జీవితం

## బ్రతకటం అంటే బాధ్యతలు నిర్వర్తించటమే

**బ్రతకటం అంటే బాధ్యతలు నిర్వర్తించటమే. సమాజంలో మనుగడ సాగిస్తున్న అనేక సమస్యలకు అసలు కారణం ఎవరో ఒకరి బాధ్యతా రాహిత్యమే.** మనమందరం బాధ్యతను సరిగా నిర్వర్తిస్తున్నామా లేదా అనే విషయం ఆత్మ పరిశీలన చేసుకోవాలి. మన సమాజంలో మనం తరచూ వింటూఉంటాం పిల్లల పెళ్లిళ్లు చేసాను నా బాధ్యత తీరిపోయింది అని అవతలి వారు, పిల్లల పెళ్ళిళ్లు చేసి నీ బాధ్యత పూర్తి చేసావు అని ఇవతలి వారు అంటూ ఉంటారు. పిల్లల పెళ్లిళు చేస్తే బాధ్యతలు తీరిపోయినట్లేనా, అసలు బాధ్యత తీరిపోవటం అనేది ఉంటుందా? బాధ్యత అనేది కేవలం మన పిల్లల్ని పెంచి పోషించి చదువులు చెప్పించి పెళ్లిళ్లు చేయటం వరకేనని అందరూ అనకోబట్టే మన దేశం నిరంతరం అనేక సమస్యలతో రణరంగంలా ఉంటుంది. ఏ రాష్ట్రం చూసినా జనం ఏదో ఒక మిషమీద ఆందోళనలు, రైళ్లు, బస్సులు ఆపివేయటం, షాపులను లూటీ చేయటం చూస్తూనే ఉన్నాము. బాధ్యత గురించి పిల్లలకు బాల్యంనుండే చెప్పటం ప్రారంభించాలి. **ప్రాథమిక విద్యనుండి ఉన్నత విద్య వరకు బాధ్యత గురించిన పాఠ్యాంశాలు సిలబస్‌లో చేర్చాలి.** పిల్లలకు మలమూత్ర





విసర్జన మనం నేర్పించకపోతే అడవి మనుషుల్లా తయారవుతారని మనందరికీ తెలుసు. కాని బాధ్యత గురించి తెలియక పోయినా అలాగే అవుతారని, ఈ దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరూ గ్రహించాలి. బ్రతకటమంటే బాధ్యతలు నిర్వర్తించటమనే వాస్తవం గుర్తెరిగి అందరూ వారి వారి బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది.

బాధ్యత అనేది ఒక సాంఘిక కట్టుబాటు. కాని ప్రస్తుతం ఈ కట్టుబాటును దిక్కరించి చాలా మంది బాధ్యతా రాహిత్యంతో ప్రవర్తిస్తున్నారు. తమకే తెలియనందు వలన పెద్దవాళ్లు చాలామంది తమ పిల్లలకు నేర్పించలేకపోతున్నారు. విద్యావంతులు కొంతమంది మనం మాత్రమే బాధ్యతగా ఉంటే సరిపోదుకదా! అందరూ వుండాలి కదా! అని నెపం పక్కవారి మీదకు నెట్టేస్తున్నారు. వ్యక్తి బాధ్యతగా ప్రవర్తించితే, చాలా సహజంగా సమాజం మొత్తం మారిపోతుంది. ముందుగా అనుకొన్నట్లు బాధ్యతలంటే కుటుంబ బాధ్యతలు అనే చాలామంది భావిస్తారు. కాని మనిషి ఉదయం నిద్ర లేచిన దగ్గరనుండి సాయంత్రం మరలా నిద్రించే వరకు నిర్వర్తించే సమస్త కార్యకలాపాలలోనూ బాధ్యత ఇమిడి ఉంటుంది. ఈ బాధ్యతను

విస్మరిస్తే మొత్తం సామాజిక వ్యవస్థకు నష్టం చేకూరుతుంది. ప్రతి ఒక్కరు సమాజ శ్రేయస్సు గుర్తుపెట్టుకుని ప్రవర్తించటం సామాజిక బాధ్యత.

బాధ్యతగా ప్రవర్తించాల్సిన నాయకులే అవకాశవాదంతో, బాధ్యతా రాహిత్యంతో ప్రవర్తిస్తుంటే నిరక్ష్యరాశ్యులైన సామాన్య ప్రజలు బాధ్యతగా ఉంటారా? ఎవరి స్థాయిలో వారు బాధ్యతను విస్మరించటంలో ముందుంటున్నారు. ఈ విధంగా చేయటం వలన మన తరువాత తరం వారు ఈ భూమ్మీద నానా అగచాట్లు పడవలసి వస్తుంది. బాధ్యత బహుముఖంగా ఉంటుంది. ఎవరైతే తమ బాధ్యతను విస్మరిస్తారో కర్మ సిద్ధాంతరీత్యా వారు శిక్షను అనుభవించవలసి ఉంటుంది. ఈ శిక్ష వారి బాధ్యతారాహిత్యం వలన సమాజానికి జరిగిన నష్టాన్ని బట్టి ఉంటుంది.

మనిషి తనను తాను పోషించుకోవటం కోసం పని చేయటం ప్రాథమిక బాధ్యత. పెళ్లి, తద్వారా భార్యాపిల్లలు ఇది కుటుంబ బాధ్యత. వృద్ధాప్యంలో తలిదండ్రులకు ఆసరగా నిలబడటం పిల్లల కనీస బాధ్యత. తోబుట్టువులు సమకాలికులు గావున ఒకరిగురించి ఒకరు పట్టించుకుని ఒకరికి ఒకరు సహకరించుకోవటం మరొక



బ్రతకటం అంటే బాధ్యతలు నిర్వర్తించటమే

బాధ్యత. స్నేహితులకు, బంధువులకు సన్నిహితంగా ఉంటూ వారికి కావలసిన మాట సాయం చేతల సాయం విధిగా చేయటం బాంధవ్య బాధ్యత. ఆర్థిక తోడ్పాటు అనేది వ్యక్తిగత విషయం. ఉద్యోగం చేస్తున్నచోట సహెూద్యోగుల విషయంలో కొంత బాధ్యతతో గూడిన భరోసా ఇవ్వాలి. మీరు బాస్ అయినట్లయతే మీ ఉద్యోగుల కష్టసుఖాల పట్ల తగినంత బాధ్యత ఉంటుంది. మన ఇరుగుపొరుగు వారితో అంటీముట్టనట్లు గాక కనీసం అప్పుడప్పుడైనా పలకరించి వారితో టచ్‌లో ఉండాలి. అదే విధంగా మీరు నివసించే వీధిలో, మీరు ఉంటున్న ఊరులోని వ్యక్తిగా కొంత సాంఘీక బాధ్యత ఉంటుంది. ఇంకా ఇతర ప్రపంచంతో ఉన్న బాధ్యత అసాధారణమైంది. ఇది అనంతమైనది. శరీరం శిథిలమై మరణశయ్య చేరేంతవరకు ఈ బాధ్యత ఒక పౌరునిగా మనిషిగా జీవితాంతం ఉంటుంది.

మనలో ఎక్కువ మంది భార్యాపిల్లల బాధ్యతలు నూటికి నూరుపాళ్లు నిర్వర్తిస్తున్నారని చెప్పవచ్చును. తాగుడు, జూదము కారణంగా కొద్దిమంది ఈ బాధ్యత నిర్వహించటంలో కొంత ఒడిదుడుకులకు లోనైనా భారతదేశ కుటుంబ వ్యవస్థ పటిష్టంగా

ఉన్నందున మొత్తంమీద భార్యాపిల్లలను అందరూ బాగా చూసుకుంటున్నారనే చెప్పాలి. వృద్ధులైన తల్లిదండ్రులపట్ల గూడా ఎవ్వరో కొంతమంది తప్ప అందరూ బాధ్యాతాయుతంగా ప్రవర్తిస్తున్నారని నేను అభిప్రాయపడుతున్నాను. కాని తోబుట్టువులు, స్నేహితులు, బంధువుల విషయములో బాధ్యతలను సజావుగా నిర్వర్తించలేకపోతున్నారని చెప్పాలి. ఇక పౌర బాధ్యతలైతే మరీఘోరం, సమాజం వేరు తాను వేరు అనుకొనే అమాకత్వమే ఇందుకు కారణం. దీనికి మూలం ఇండియాలో నిరక్ష్యరాస్యత, పేదరికం, అధిక సంతానం ప్రధాన కారణాలు. మనిషికి నిజమైన తోడు బరువు బాధ్యతలే. తన బాధ్యతలను సవ్యంగా నిర్వర్తించే వారికి ప్రకృతి సహకరిస్తుంది. ఎలాంటి విపత్కర పలిస్థితుల్లోనైనా సానుకూల ధృక్పథంతో ఎదుర్కొనే మానసిక స్థైర్యం అలవడుతుంది. దిగులు, ఒంటరితనం దరిజేరవు. ఇతరులకు సహకరించటం సహకారం పొందటం రెండూ తెలిసి ఉంటాయి. బాధ్యత తెలిసిన వారెవ్వరూ ఆత్మహత్యకు పాల్పడరు. మరొకరిమీద దాడి చేయరు. నిబ్బరంగా ఉండే వారెవ్వరూ మరొకరిమీద దౌర్జన్యం చేయరు. ఎవ్వరైనా దౌర్జన్యానికి పాల్పడుతున్నారంటే వారు అబద్రతాభావంతో ఉన్న బలహీనులని





భావం. ఆ రకమైన ఆత్మన్యూనతా, అది కప్పిపుచ్చుకోవటానికి ఇతరుల్ని భయపెట్టాలని ఉసిగొల్పుతుంది. కాబట్టి బాధ్యతలు పట్టనివారే రౌడీలు గుండాలుగా రూపాంతరంచెంది సమాజానికి బరువుగా తయారవుతారు. సమాజంలో బ్రతికే హక్కు ఉన్నట్లే, సాటి మనుషులకు ఏ రకమైన ఇబ్బంది కలిగించకుండా జీవించటం పౌర బాధ్యత. ఇది ఉల్లంఘించటమంటే బాధ్యతారాహిత్యమే. సాంఘీక కట్టుబాటులను దిక్కరించటం వలన అదే అందరికి అలావాటవుతుంది గావున నాలుగు రోజులు అటుఇటుగా మనకు కూడా అసౌకర్యాలు, ఇబ్బందులు ఎదురౌతాయి. **సంఘ జీవితమంటే సంఘటిత జీవితం. విడివిడిగా మనం ఎవ్వరం బలవంతులం కాదు. ఒకటి రెండు పనులు తప్ప తెల్లవారి లేస్తే ఏ మనిషి కూడా ఇతరుల సహాయ సహకారాలు లేకుండా జీవించలేడు. అందువలన మనకు నచ్చిన పని మనం చేయాలి. జీవించినంత కాలం కుటుంబంతో పాటు, స్నేహితులు, బంధువులు మరియు సమాజం పట్ల బాధ్యతగా ప్రవర్తించాలి. బ్రతకటమంటే బాధ్యతలు నిర్వర్తించటమే.**

# శ్రీ మంగళ చండికా స్తోత్రం

రక్ష రక్ష జగన్మాత: దేవి మంగళ చండికే ।
హారికే విపదాం హర్ష మంగళ కారికే ॥

హర్ష మంగళ దక్షేచ హర్ష మంగళ దాయికే ।
శుభే మంగళ దక్షేచ శుభే మంగళ చండికే ॥

మంగళ మంగళ దక్షేచ సర్వ మంగళ మాంగల్యే ।
సదా మంగళదే దేవీ సర్వేషాం మంగళాలయే ॥

పూజ్యే మంగళ వారేచ మంగళాభిష్ట దేవతే ।
పూజ్యే మంగళ భూపస్య మను వంశస్య సంతతిం ॥

మంగలాధిష్టితా దేవీ మంగళానాంచ మంగళే ।
సంసార మంగళాధారే మోక్ష మంగళదాయినీ ॥

సారేచ మంగళాధారే పారేచ సర్వ కర్మణా ।
ప్రతి మంగళ వారేచ పూజ్య మంగళ దే, శుభే ॥

ఇతి శ్రీ మంగళ చండికా స్తోత్రం సంపూర్ణమ్.

ఈ మంగళ చండికా స్తోత్రం చాలా మహిమాన్వితమైనది. ఏ ఇంట ధనమునకు తరచు ఇబ్బందులకు గురవుతున్నా, వ్యాపార లావాదేవీలు సరిగా లేకపోయినా, కుటుంబంలో తరచు సమస్యలు, అరిష్టములు, వాద, ప్రతివాదములు, తగవులు, కోర్టు వ్యవహారములు ఏర్పడుచున్న ఎడల ఈ స్తోత్రం నిత్యం పారాయణం చేయుట వలన అన్ని సమస్యలు తొలగిపోవును మరియు వాస్తు దోషములు, భూమి, ఇండ్లు, వ్యవహారములు, వివాహము విషయములలో ఆటంకములు, ఆలశ్యములను కూడా నివారించి సకల సంతోషాలను కలిగించే స్తోత్రం – ఈ మంగళ చండికా స్తోత్రం. మరియు ఫ్యాక్టరీలు, వ్యాపార సంస్థల యందు కూడా పారాయణం చేయవచ్చును. ఈ స్తోత్రాన్ని స్త్రీలు, పురుషులు అందరూ పారాయణం చేయవచ్చును.

ఈ మంగళ చండికా స్తోత్రాన్ని అనేక మంది పారాయణం చేస్తూ మంచి ఫలితాలను పొందుచున్నారు. వారికి ఎటువంటి సమస్యలు ఎదురైనా ఈ స్తోత్ర పారాయణం వలన తమ తమ సమస్యలు తొలగిపోవుచున్నట్లు రూఢిగా చెప్పుచున్నారు. అత్యంత శీఘ్ర ఫలితాలు పొందగోరు వారు 3 మంగళ వారములు కందులు, ఎర్రని గుడ్డ (కొత్తది), ఎర్ర రంగు గల పండ్లు వగైరాలు దానం చేస్తూ ఉదయం, రాత్రి వేళలో పై స్తోత్రాన్ని పారాయణం చేసిన యెడల శీఘ్ర ఫలితాలను తప్పక పొందగలరు.